తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## పాంచరాత్ర ఆగమంపై రెండోరోజూ పండితుల సదస్సు

తిరుపతి/తిరుచానూరు,డిసెంబర్ 2ప్రభాతవార్త:



పాంచరాత్ర ఆగమంలో సూచిం చిన ధర్మమార్గం మోక్షాన్ని ప్రసాది స్తుందని టిటిడి పాంచరాత్ర ఆగమ సలహాదారుడు కాండూరు శ్రీనివాసాచార్యులు తెలియ జేశారు. టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ,భగవత్‌శాస్త్ర పాంచరాత్ర ఆగమ సంరక్షణ సభ సంయుక్త ఆధ్వర్యంలో తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆస్థాన మండపంలో అఖిలభారత భగవత్‌శాస్త్ర పాంచరాత్ర ఆగమ విద్వత్ సమ్మేళనం శనివారం రెండవ రోజు కొనసాగింది. పలువురు పండితులు పాల్గొని పాంచరాత్ర ఆగమం ప్రాధాన్యత అంశాలపై వివరించారు.

## పులికాట్ సరస్సులో వేటకు వెళ్లొద్దు

### కుప్పాలలో అధికారుల ముందస్తు జాగ్రత్తలు
### తీరప్రాంత గ్రామాల అప్రమత్తం
### తడలో ఒకటే వాన



తుపాను హెచ్చరికలు చేస్తూ తీరప్రాంతంలో పర్యటించిన అధికారులు

తడ, డిసెంబర్ 2 ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుపానుగా మారి చెన్నై-నెల్లూరు మధ్య తీరం దాటుతుందన్న వాతావరణ హెచ్చరికలతో ఈ రెండు పట్టణాల మధ్య అధికారులు అప్రమత్తం అయ్యారు. ముఖ్యంగా తిరుపతి జిల్లా తడ తీరప్రాంతంలోని పులికాట్ జాలర్లను శనివారం వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. ఇక్కడి జాలర్ల కుప్పాలలో ప్రభుత్వ సిబ్బందిని ప్రత్యేక అధికారులుగా నియమించారు. ఇదిలావుంటే శనివారం ఉదయం తడలో జిల్లాలోనే అత్యధికంగా 13.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. సాయంత్రానికి ఇక్కడ 21.4 మిల్లీమీటర్లు వర్షం కురిసినట్లు అధికారులు తెలిపారు. ఈ వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఈదురు గాలులు బలంగా వీస్తున్నాయి. జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి ఆదేశాలతో సూళ్లూరుపేట ఆర్డీఓ చంద్రముని, తడ, సూళ్లూరుపేట తహశీల్దార్లు జయజయరావు, రవికుమార్ తీరప్రాంతంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఇప్పటికే అక్కడ వివిధ శాఖల అధికారులను అప్రమత్తం చేసి వారిని విధుల్లో ఉండేలా చూశారు. ఏ ఒక్కరూ సెలవు పెట్టకూడదని ముందస్తు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. తడ తహశీల్దార్ కటారి జయజయరావు స్థానిక కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

# జిల్లాకు తుఫాన్ ముప్పు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి

తిరుపతిరూరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:

తిరుపతి జిల్లాకు తుఫాన్ ముప్పు పొంచియుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వెంకటరమణారెడ్డి ఒక ప్రకటనలో సూచించారు. ఐ.ఎం.డి నుండి వచ్చిన సమాచారం మేరకు తుఫాన్‌పై కలెక్టర్ వీడియో కాన్ఫరేన్స్ నిర్వహించి, అప్రమత్తం చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 2 నుండి డిసెంబర్ 5వ తేదీ వరకు అత్యధిక వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని, 50 నుంచి 75 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశాలు ఉన్నాయని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని... ఎవరు భయపడనవసరం లేదన్నారు. అధికారులందరూ అప్రమత్తమై ఉండాలని, ప్రజలందరూ అవగాహన కలిగి, జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా 4,5 తేదీలలో పిల్లలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల తల్లులు, వృద్దులు బయటకురాకుండా జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. రెవెన్యూ అధికారులు అందరూ మునిసిఫల్ ప్రాంతాలతో పాటు



రూరల్ ప్రాంతాలలో రిహాబిలిటేషన్ (పునరావాస కేంద్రాలు) సెంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పునరావాస కేంద్రాలలో 24 గంటలు వసతి, భోజనం, ఇతర మెడికల్ సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. హెల్త్ డిపార్టుమెంట్, ఐసిడిఎస్ ముఖ్యంగా 10రోజుల లోపు డెలవరీ అయ్యే గర్భిణీ స్త్రీలు ఎవరైతే ఉన్నారో వారిని ముందస్తుగా గుర్తించి, హాస్పిటల్స్‌కు తీసుకునే వెళ్ళే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. చిన్న పిల్లల తల్లులు కూడా రిహాబిలిటేషన్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని, సెంటర్లలలో పిల్లలకు సంబంధించిన ఆహారం, పాలు వంటివి అందిస్తామని తెలిపారు. ప్రధానంగా గుడిసెల్లో ఉన్నవాళ్ళు, కచ్చా గృహాల్లో నివసిస్తున్న వాళ్ళు కూడా ఈ పునరావాస కేంద్రాలను వినియోగించుకోవాలని, ఎక్కడా కూడా ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకొంటున్నామని తెలిపారు. అధికారులందరూ అప్రమత్తమైయున్నారని, ప్రజలు కూడా సహకారం అందించాలని కోరారు. ప్రజలందరూ ప్రభుత్వం ఇచ్చేటటువంటి సలహాలను పాటిస్తూన్నట్లయితే ఈ తుఫాన్‌ను సునాయాసంగా ఎదుర్కొవచ్చునని తెలిపారు.

## చేపల వేటగాళ్ళు సముద్రంలోకి వెళ్ళరాదు



తిరుపతిరూరల్, డిసెంబర్02 ప్రభాతవార్త:

తిరుపతి జిల్లాపై మిచాంగ్ తుఫాన్ ప్రభావం నేపథ్యంలో చేపల వేటగాళ్ళుకు సముద్రంలోకి వెళ్ళరాదని కలెక్టర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. తుఫాన్ చెన్నై - నెల్లూరు మధ్య తుఫాన్ తీరందాటే అవకాశం ఉందని, పడమట దిశగా మారితే ప్రభావం జిల్లాపై అధికంగా ఉంటుందని తెలిపారు. జిల్లాలో అధికారులు అప్రమత్తమై పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని, అధికారులు సెలవుపై ఉంటే విధుల్లో చేరాలని ఆదేశించారు. రేషన్ లబ్దిదారులకు రెండురోజులలో నిత్యవసర వస్తువుల పంపిణి జరగాలని సూచించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో, డివిజన్, మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరేన్స్ నిర్వహించి, తుఫాన్ ప్రభావంపై జిల్లా అధికారులు చేపట్టాల్సిన పనులపై కలెక్టర్, జె.సి. బాలాజీ పలు సూచనలు చేసారు. ఈ కాన్ఫరేన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ మిచాంగ్ తుఫాన్ ప్రభావం ఈనెల 3,4,5 తేదీలలో జిల్లాపై ప్రభావం ఉందని, ఇప్పటికే జిల్లాలో వర్షాలు పడుతున్నాయని తెలిపారు. తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నందున అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలోని అధికారులు, సచివాలయ సిబ్బంది స్థానికంగా 24గంటలు పాటు అందుబాటులో ఉండాలని, డివిజన్ స్థాయిలో ఆర్డీఓలు, డియస్పీలు తమ పరిధిలలో ఎలాంటి మానవ, పశు సంపద నష్టం జరగకుండా ప్రణాళికలు, హెచ్చరికలు జారీ చేయాలని, డివిజన్, మండలస్థాయి కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు కావాలని ఇప్పటికే తెలియజేసినట్లు తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో ఈ రోజే పర్యటించి, అవసరమున్నచోట చేపట్టాల్సిన పునరావాస కేంద్రాలు, లోతట్టు ప్రాంతాలవారిని గుర్తించి అప్రమత్తం చేయాలన్నారు. పునరావాస కేంద్రాలలో అన్ని వసతులు ఉండేలా చూడాలన్నారు. మండల స్థాయిలో తహశీల్దార్స్, ఎస్.హెచ్.ఓ.లు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోల్ బంకుల్లో డిజల్,

### అధికారులు సెలవుల్లో ఉంటే...
### వెంటనే విధుల్లో చేరాలి
### నేడు, రేపు నిత్యవసర పంఫిణి జరగాలి
### తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి

పెట్రోల్‌తో పాటు గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. గ్రామాల్లో పట్టణాల్లో డిపిఓ, మునిసిపల్ శాఖలు మురికి కాల్వలు పూర్తిస్థాయిలో శుభ్రపరచాలన్నారు. నీటిపారుదల శాఖ త్రాగునీటి ట్యాంకులను శుభ్రపరిచి, నిరంతరం నీటిని నింపాలని, త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రహదారులకు సంబంధించి పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖలు, ఇరిగేషన్ శాఖలు చెరువులు, వాగులు, వంకలు వద్ద సిబ్బందిని నియమించి, పర్యవేక్షించాలని సూచించారు. పశుసంవర్ధక శాఖ ఫీడ్, పౌడర్, మెడిసిన్ అందుబాటులో చూడాలన్నారు. వైద్యఆరోగ్యశాఖ పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలు 24గంటల పాటు అందుబాటులో ఉండాలన్నారు. పునరావాస కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు కావాలన్నారు. విద్యుత్ శాఖ విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలన్నారు. సముద్రంలోకి చేపల వేటకు వెళ్ళిను వాళ్ళు తిరిగిరమ్మన్నట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్ డి.కె.బాలాజీ మాట్లాడుతూ జిల్లాలో రేషన్ పంఫిణి రెండురోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. తుఫాన్ ప్రభావ నేపథ్యంలో రేషన్ లబ్దిదారులు ఇబ్బందులు పడకుండా, ఎక్కడా రేషన్ అందలేదనే ఫిర్యాదు రాకూడదన్నారు.

## తిరుమలలో భారీ వర్షం

### -ఘాట్‌రోడ్డు కొండల్లో జలప్రవాహాలు



తిరుమల,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:

బంగాళాఖాతంలో అల్పపీడనం,తుఫాన్ ప్రభావంతో శనివారం ఉదయం నుండి తిరుమలలో భారీ వర్షం కురుస్తోంది. ఉదయం నుండి మొదలైన వాన రాత్రి కూడా కురుస్తోంది.భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. తిరుమలలో కురిసిన వరదనీటికి ఆలయం పరిసరాలు,ఘాట్‌రోడ్లు జలమయంగా మారాయి.

## తుఫాను పట్ల అప్రమత్తం

### కంట్రోల్ నెంబర్ 9491077356కు సమాచారం

### - కలెక్టర్ సగిలి షన్మోహన్

చిత్తూరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త: బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తుఫానుగా మారుతున్న పరిస్థితుల్లో అధికారులు అప్రమత్తంగా వుండాలని కలెక్టర్ సగిలి షన్మోహన్ ఆదేశించారు. కలెక్టర్ సగిలి షన్మోహన్ శనివారం కలెక్టరేట్ నుండి తుఫాను అప్రమత్తంపై జిల్లా, మండల స్థాయి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.

### ప్రజల సంక్షేమమే
## వైసిపి ప్రభుత్వ లక్ష్యం
### మంత్రి రోజా



వర్షంలో పర్యటిస్తున్న రోజా

పుత్తూరు, డిసెంబరు 2 ప్రభాతవార్త :

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం మునిసిపాలిటీ అయిదో వార్డు పరిధిలోని పిళ్లారిపట్టు, తాయిమాంబాపురం ప్రాంతాల్లో పర్యటించారు. జోరుగా వర్షం కురుస్తున్నా ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రజలను అప్యాయంగా పలకరించారు. ప్రజలు కూడా వర్షంలో వేచి వుండి మంత్రికి కర్పూర హారతులతో స్వాగతం పలికారు. అమ్మఒడి, వివిధ రకాల పెన్షన్‌లు, చేయూత తదితర సంక్షేమ పథకాలతో పేదలు ఆర్థికంగా సంతోషంగా వున్నారని తెలిపారు. సంక్షేమంతో పాటు మరోవైపు అభివృద్ధి కూడా చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో సంక్షేమ పథకాల కోసం లబ్దిదారులు జన్మభూమి కమిటీల చుట్టూ కాళ్లరిగేలా తిరిగేవారని తెలిపారు. ప్రస్తుతం వాలంటీరు వ్యవస్థ ద్వారా లబ్దిదారులను గుర్తించి నేరుగా ఆ కుటుంబ మహిళ బ్యాంక్ ఖాతాలోకి సంక్షేమం డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. టిడిపి, వైసిపి ప్రభుత్వాల మధ్య వున్న తేడాను ప్రజలు గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



దుస్థితికి చేరుకున్న శ్రీసిటి-ఆరూరు రోడ్డు

## దుస్థితిలో శ్రీసిటీ సెజ్ గ్రామాల రోడ్లు

### గ్రామస్తులు, పరిశ్రమల కార్మికులకు తప్పని ఇక్కట్లు

4లో

# శాస్త్రోక్తంగా శివయ్య సన్నిధిలో లక్ష బిల్వార్చన

శ్రీకాళహస్తి,డిసెంబర్ 2 ప్రభాతవార్త

దక్షిణ కైలాసంగాప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తి శ్రద్ధలతో స్వామి వారికి ఇష్టమైన బిల్వ పత్రాలతో బిల్వార్చన, అమ్మవారికి ప్రీతిపాత్రమైన కుంకుమతో కుంకుమార్చన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. శనివారం ఆలయంలోని అలంకార మండపంలో లక్ష బిల్వార్చన, లక్ష కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. స్వామిఅమ్మవార్ల ఉత్సమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి శాస్త్రోక్తంగా కార్యక్రమాలను నిర్వహించారు.కార్యక్రమాలకు ఇఓ కె.యస్.రామారావు, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబులు ముఖ్య అతిధులుగా విచ్చేశారు. ఉదయంఅలంకార మండపం వేద పండితులు వేద మంత్రాల్ని పఠిస్తుండగా ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి మంత్రాలను పఠిస్తుండగా ఆలయ పూజారి వారి సహాచరులు పూజలు నిర్వహించారు.1వ కాలాభిషేకం అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు చక్కగా ఆలంకరించి పూజలు నిర్వహించారు. ఈనెల 2వతేదీ నుంచి 11రోజుల వరకు ఈ కార్యక్రమాల్ని నిర్వహించనున్నట్లు ఆలయాధికారులు వివరించారు. కార్యక్రమాల్ని ఎసి మల్లికార్జున ప్రసాద్, ఎఇఓ ధనపాల్, సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్‌ల పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించారు. కొందరు భక్తుల సౌకర్యార్థం ఆన్‌లైన్‌లో కూడా పూజలు జరుపుకొని తీర్థ ప్రసాదాలు తీసుకునే అవకాశం కల్పించినట్లు ఆలయాధికారులు తెలిపారు.కాగా ఆలయంలో నిర్వహించే పూజల్లో పాల్గొనే వారు రూ.200ల టిక్కెట్లు చెల్లించి పూజలు చేసుకోవచ్చునని వివరించారు.ప్రతి రోజూ ఈ పూజలు నిర్వహించబడుతుందన్నారు.ప్రతి రోజూ అర్చనల సందర్భంగా అమ్మవారికి లలిత సహస్రనామం, శివ సహస్రనామం రోజుకు పదివేల సార్లు పఠిస్తామని వేదపండితులు వివరించారు. ఇలా 11 రోజులు లక్ష సార్లు పఠించబడుతుందని వివరించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉందని వివరించారు.

**అర్చకులకు పట్టువస్త్రాలు అందజేత..**

లక్షకుంకుమార్చన, లక్ష బిల్వార్చన ప్రారంభం అనంతరం అర్చకులకు ఎంఎల్‌ఏ సతీమణి బియ్యపు



అలంకార మండపంలో జరుగుతున్న స్వామిఅమ్మవార్ల లక్ష బిల్వార్చన కుంకుమార్చన

శ్రీవాణి, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు పట్టువస్త్రాలను అందించారు. ఈసంప్రదాయం ఎప్పటి నుంచో ఉంది. ప్రధాన ఉత్సవాలైన మహాశివరాత్రి, పవిత్రోత్సవాలు, లక్ష బిల్వర్చన, కుంకుమార్చనలో అందిస్తారు. ఇది కాకుండా ఆలయంలో కోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

# నేరాలను నియంత్రించాలంటే విసిబుల్ పోలీస్ వ్యవస్థ ప్రధానం

### -తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వర రెడ్డి

తొట్టంబేడు, డిసెంబర్ 2 ప్రభాతవార్త

నేరాలను నియంత్రించాలంటే విసిబుల్ పోలీసింగ్ ప్రధాన ఆయుధం అని విధులను మరింత సమర్ధవంతం చేస్తూ ఇ-బీట్ వ్యవస్థను బలోపేతం చేయుటకు చర్యలుతీసుకోవాలని తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి అన్నారు. శనివారం శ్రీకాళహస్తి టుటౌన్ పోలీస్‌స్టేషన్‌లో వార్షికతనిఖీకి ఆయన హజరై పలు రికార్డులు పరిశీలించడంతోపాటు కేసులు పరిష్కారం, పెండింగ్ కేసుల గురించి డిఎస్‌పి భీమారావు, సిఐ మల్లికార్జునలను అడిగి తెలుసుకున్నారు. రాబోవు సాధారణ ఎన్నికలకు అందరు సిద్దంగా ఉండాలని ఇప్పటి నుంచే ఖచ్చితమైన ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. పోలీసులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, ఫిర్యాదు దారులతో ఆత్మీయంగా, హుందాగా మాట్లాడి బాధితులకు ఎల్లప్పుడూ పోలీసులు అండగా నిలచి సమస్యలన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అక్రమరవాణా అరికట్టేందుకు ప్రధాన కూడళ్ళు, స్థానిక రహదారులపె నిరంతర నిఘా ఉంచి పర్యవేక్షించాలన్నారు. స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓ మరియు సిబ్బంది పనితీరును సమీక్షించి జనరల్ డైరీ, కోర్టు క్యాలెండర్ వంటి పలు రికార్డులను తనిఖీచేవారు. పుణ్యక్షేత్రమైన



-టుటౌన్ పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి పట్టణంలో శివయ్యను దర్శించుకోవడానికి అనునిత్యం వేలాదిమంది భక్తులు విచ్చేస్తుంటారని, శ్రీకాళహస్తి పోలీసులు అప్రమత్తంగా ఉంటూ నేరాలను నియంత్రించాలన్నారు. ఎర్రచందనం, మాదకద్రవ్యాల అక్రమరవాణాపై నిఘా పెట్టాలని డిఎస్పీ, సిఐ, సిబ్బందిని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో ఉన్న కేడీలు, బీసిలు, పాత నేరస్తులు అనుమానితులు కదలికలపై ప్రత్యేకమైన నిఘా ఉంచుతూ స్టేషన్ పరిధిలో నేర నివారణ చేసేందుకు బీట్ సిస్టంను మరింత మెరుగు పరచాలన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితుల పిర్యాదు దారుల యొక్క పిర్యాదులను స్వీకరించి చిన్న సమస్యగా ఉన్నపుడే ఇరుపక్షాలను పిలిపించి వారితో మాట్లాడి సమస్యలను పరిష్కరించేలా చేయాలన్నారు. ఎన్‌హెచ్-71 జాతీయ రహదారి విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇక్కడ ఉపాధి నిమిత్తం ఇతర రాష్ట్రాల నుంచి ఎక్కువగా వలస కార్మికులు వచ్చి పనిచేసుకుంటు జీవనం సాగిస్తున్నారని వారందరి సమాచారాన్ని సేకరించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ పొందాలన్నారు. యాత్రీకుల ముసుగులో పాతనేరస్తులు, అనుమానిత వ్యక్తులు సంచరించి నేరాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో డిఎస్పీ భీమారావు, సిఐలు చంద్రశైఖర్‌పిళ్ళై, డిసిఆర్బీ, టుటౌన్ సిఐ మల్లిఖార్జున, తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్ర, టుటౌన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాడి రైతులు రాయితీ దాణను సద్వినియోగం చేసుకోవాలి

: బట్టే సుబ్రమణ్యం



**వెదురుకుప్పం, డిసెంబర్ 2 ప్రభాతవార్త :**
పాడి రైతులకు ప్రభుత్వం అందచేస్తున్న రాయితీ పశుదాణను సద్వినియోగం చేసుకోవాలని మండల గృహాసారధుల కమిటీ కన్వీనర్ బట్టే సుబ్రమణ్యం పేర్కొన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లె సచివాలయం పరిధిలో పశువులకు కావలసిన సంపూర్ణ సమీకృత మిశ్రమ దాణ పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపూర్ణ సమీకృత మిశ్రమదాన పశువులకు వేయడం వలన పాల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. పాడి రైతులకు 60 శాతం రాయితీ కింద దాణ అందజేయడం జరుగుతుందని రైతులు ఉపయోగించుకోవాలని చెప్పారు. సచివాలయం పరిధిలో పాడి రైతులకు అందించడంకు 7 టన్నుల దాణ సరఫరా చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బట్టే రమణమ్మ, వైఎస్ సర్పంచ్ కేశవులు, సచివాలయం కన్వీనర్ వెంకటేష్, పశుసంవర్ధశాఖ వైద్యులు రాజేష్, పశుసంవర్ధక సహాయకురాలు జరీన, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ అక్షరాస్యత పై అవగాహన



**వెదురుకుప్పం, డిసెంబర్ 2 ప్రభాతవార్త :**
ప్రపంచ కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవం పురస్కరించుకుని వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద మాట్లాడుతూ కంప్యూటర్ పరిజ్ఞానం నేటి సమాజంలో ఎంతో అవసరమని, పోటీ ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానంతోనే ఉపాధి కల్పన, ఉద్యోగ అవకాశాలు అభిస్తున్నాయని విద్యార్థులు గుర్తించాలన్నారు. కంప్యూటర్ పరిజ్ఞానం అవశ్యకతలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శంకర్ రెడ్డి, భరణినాథ్ రెడ్డి, వెంకటేష్, నరేంద్రబాబు, మంగళగౌరీ, నాఆగేశ్వర్‌రావు, భీమ మోహన్ రావు, సతీష్ కుమార్, లావణ్య, పవన్‌కుమార్, సరిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ వాహనాలకు పిఎం ఫోటో పెట్టాలి

**చిత్తూరురూరల్, డిసెంబరు 2 ప్రభాతవార్త:**
రాష్ట్రంలో రేషన్ అందిస్తున్న ప్రతి వాహనంపై ప్రధాని నరేంద్ర మోడి ఫోటో పెట్టాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరిశ్రీనివాసులు ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు. ఆహార భద్రత పథకం ద్వారా కేంద్రప్రభుత్వం 2020 సంవత్సరం నుంచి ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ఉచిత బియ్యాన్ని పేద ప్రజలకు అందిస్తున్నదన్నారు. రేషన్ దుకాణాలు, వాహనాలపై సంబంధిత అధికారులు సిఎం ఫోటో వేయడంపై చూపుతున్న ఉత్సాహం ఉచితంగా ఇస్తున్న ప్రధాని ఫోటో గల బ్యానర్లు పెట్టకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. తక్షణమే రేషన్ వాహనాలపై, బ్యానర్లపై ప్రధాని ఫోటో ఏర్పాటు చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## రాష్ట్రషస్థాయి కబడ్డీ పోటీలకు సహకరించినవారికి సత్కారాలు

**చౌడేపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త**



స్థానిక ఉన్నతపాఠశాల ఆవరణంలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి అండర్-17కబడ్డీ పోటీలకు సహకరించిన దాతలు, అధికారులను నిర్వాహకులు సత్కరించారు. చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డెప్ప, వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, ముడా ఛేర్మన్ వెంకట్రెడ్డియాదవ్, జానపద, సాంస్కృతిక కళలు అకాడమీ రాష్ట్ర అధ్యక్షుడు కొండ వీటి నాగభూషణం తదితరులను దుశ్శాలవాలతో సత్కరించి, మెమొంటోలందించారు. రాజంపేట, చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గాల వైకాపా యూత్‌వర్కింగ్ ప్రెసిటెంట్ మిద్దింటి కిషోర్, సర్పంచు శ్రీరామ్‌భరత్‌వరుణ్, ప్రధానోపాధ్యాయుడు నాగరాజరెడ్డి, పిడి రామచంద్రయ్య, జిల్లా ప్రైవేట్ పిఇటిల కార్యదర్శి లీలాకుమార్‌నాగ్, కడియాల మహేష్, గాజుల మోహన్ పలువురు సత్కరించిన వారిలో వున్నారు.

## పోలింగ్ బూత్‌ల్లో ఓటర్ల పరిశీలన

**కుప్పంరూరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త**



ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల పరిశీలన కార్యక్రమం చేపట్టారు. మండలంలోని పొన్నాంగూరు తదితర పోలింగ్ కేంద్రాల్లో తహశీల్దార్ పార్వతి ఓటర్ల పరిశీలన కార్యక్రమంను పర్యవేక్షించారు. ఈసందర్భంగా వివిధ పార్టీల నాయకులు కొత్తగా ఇచ్చిన ఓటర్ల నమోదు ఫారాలు, అభ్యంతరాలను బూత్ లెవెల్ అధికారులు స్వీకరించారు. ఆదివారం సైతం పోలింగ్ కేంద్రాల్లో స్పెషల్ డ్రైవ్ కొనసాగనుంది.

## యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**కుప్పం, డిసెంబర్ 2 ప్రభాతవార్త**



యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గాన్ని సీనియర్ ఉపాధ్యాయులు పట్టాభి, రాష్ట్ర కార్యదర్శి రఘుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శి గాలి సురేష్ అధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల యుటిఎఫ్ గౌరవాధ్యక్షుడిగా ఆంజనేయులుశెట్టి, అధ్యక్షుడిగా రామసుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శిగా రాజేంద్రప్రసాద్, కోశాధికారిగా చందు, ఉపాధ్యక్షుడిగా ఉదయ్‌కుమార్, వమిళా కార్యదర్శులుగా చంద్రకళ, విజయనిర్మల, జిల్లా కౌన్సిలర్లుగా గాలి సురేష్, శ్రీనివాసులు, హరిప్రసాద్, శివకుమార్, భువనేశ్వరి, పదిమంది సభ్యులను ఎన్నుకున్నారు.

## ఆడ,మగ పిల్లల్నీ సమానంగా చూడాలి : ఎపియం

**వెదురుకుప్పం, డిసెంబర్ 2 ప్రభాతవార్త :**



ఆడ మగ పిల్లల మధ్య వ్యత్యాసం లేకుండా సమానంగా చూడలని ఎపియం కవిత పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం వద్ద శనివారం .ఎండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడ, మగ బిడ్డల మధ్య తారతమ్యం లేకుండా సమానంగా చూడలని సూచించారు. వివక్ష విధానం వీడితేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని చెప్పారు. అనంతరం సంఘమిత్రాలు, వివో లీడర్లు. సీసీలచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీసీలు, మహిళ సంఘాల సభ్యులు, సంఘమిత్రాలు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## వరసిద్దుని దర్శించుకున్న కర్నాటక హైకోర్టు జడ్జి

**కాణిపాకం,డిసెంబర్ 2 ప్రభాతవార్త:**



కర్నాటక రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ అరవింద్ శనివారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రమేష్, ప్రోటోకాల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోసంరక్షణ ట్రస్ట్‌కు 1.10 లక్షలు విరాళం

**కాణిపాకం, డిసెంబర్ 2 ప్రభాతవార్త:**



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం లో అమలవుతున్న శ్రీసిద్ధి వినాయక గోసంరక్షణ ట్రస్ట్‌కు భక్తులు శనివారం 1.10 లక్షల రూపాయలను విరాళంగా అందించారు. ఈమేరకు విజయవాడకు చెందిన దుర్గారామకృష్ణ 1నే భక్తులు 1.10 రూపాయలను విరాళంగా అందజే శారు. ఈమొతాన్ని దాత కుటుంబసభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాబులకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ,ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు ఐరాల తహసీల్దార్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

## నాగాలమ్మ ఆలయంలో ఘనంగా కుంభాభిషేకం

**తవణంపల్లె, డిసెంబర్ 2 ప్రభాతవార్త:**



మండలంలోని జొన్న గురకల గ్రామంలో నూనతంగా నిర్మించిన పలు ఆలయాలకు శనివారం కుంభాబిషేకంను ఘనంగా నిర్వహించారు. జొన్నగురకల గ్రామంలో దాతల సహకారంతో గ్రామస్థులు నాగాలమ్మ ఆలయం, విరూపాక్ష ఆలయం, శ్రీఆంజనేయ స్వామి ఆలయం, శ్రీమునీశ్వర ఆలయంలను నిర్మించారు. ఈఆలయాలకు కుంభాభిషేకంను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు గురువారం నుండి కుంభాభిషేకం పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా వేదపండితులు సత్యసాగర్‌శర్మ ఆశ్వర్యంలో రుత్వికులు శాస్త్రోక్తంగా గురువారం గణపతిహోమం, పుణ్యాహావాచనం కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అలాగే శనివారం ఈనాలుగు ఆలయాలకు ఘనంగా కుంభాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు మహాపూర్ణాహుతి కార్యక్రమంతో ఘనంగా ముగిశాయి. ఈసందర్భంగా భక్తులకు తీర్థ, ప్రసాదాలను అందజేశారు. అలాగే ఆలయం వద్ద భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జొన్నగురకల పరిసత గ్రామస్థులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## 18 సంవత్సరాలు ప్రతి ఒక్కరూ ఓటర్‌గా చేరాలి

కమిషనర్ వెంకటరామయ్య

**వెంకటగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**




18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా చేరాలని మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య కోరారు. పట్టణంలోని ఓటర్ జాబితా పరిశీలన, నమోదు చేర్పులు మార్పులు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ప్రతి ఒక్కరికి ఓటు ఉంచాలని ఆయన సూచించారు. కొత్తగా 18 సంవత్సరాల నిండిన వారు కూడా ఓటరుగా చేరాలని విజ్ఞప్తి చేసారు. ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాల్లో సిబ్బంది అందుబాటులో ఉండి సేవలందించాలని తెలిపారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## హిమములకు గౌరవ వేతనం ఇవ్వాలి

రాష్ట్ర వక్ బోర్డ్ డైరెక్టర్ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాదరి

**వెంకటగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**



కొందరి హిమం మేజర్లకు గౌరవ వేతనం రావడం లేదని ప్రభుత్వం ఇప్పించాలని రాష్ట్ర వక్ బోర్డ్ డైరెక్టర్ సయ్యద్ షఫీ అహ్మద్ కాదరి తెలిపారు. రాష్ట్ర బోర్డ్ డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా షఫీ అహ్మద్ ఖాదరి వైసిపి తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వెంకటగిరి నియోజకవర్గాల్లో 33 మసీదులను పరిశీలించి అక్కడున్న సమస్యలను తెలుసుకున్నట్లు చెప్పారు. కొందరు ఇమామ్లకు గౌరవ వేతనం రావడం లేదని చెప్పారు. పలు సమస్యలను రామ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నాయకులు రసూల్, మస్తానయ్య, అబ్దుల్లా, ఎస్. దాని, బడా బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పంచాయితీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలి

ఈవోపిఆర్డి శ్రీనివాసులు

**బాలాయపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
డిపిఓ వారి ఆదేశాల మేరకు అధిక వర్షాలు, తుఫాన్లను దృష్టిలో వుంచుకుని దోమలు ప్రభలకుండా గ్రామాలలో ప్రజలకు అంటువ్యాధులు సోకకుండా అన్ని గ్రామాలలో పంచాయితీ కార్యదర్శులు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఈవోపిఆర్డి శ్రీనివాసులు పేర్కొన్నారు. పంచాయితీ కార్యదర్శులు, సర్పంచులు, వైద్య, సచివాలయ సిబ్బంది సమన్వయముతో పారిశుద్ధ్యం మెరుగుపర్చాలన్నారు. ఈ నెల 15 వరకు త్రాగునీరు, దోమలు నివారణకు చర్యలు ఇంకా పలు కార్యక్రమాలు విధిగా చేపట్టాలన్నారు. పారిశుద్ధ్యం లోపిస్తే చర్యలు తప్పవు అని ఈవోపిఆర్డి శ్రీనివాసులు హెచ్చరించారు.

## తుపాను పట్ల అప్రమత్తంగా ఉండాలి

– తహశీల్దార్ రవిబాబు

**సూళ్లూరుపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త**
సూళ్లూరుపేట పరిసర ప్రాంతాల ప్రజలు తుపాను హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని స్థానిక తహశీల్దార్ రవిబాబు తెలిపారు. శనివారం తహశీల్దార్ కార్యాలయంలో సైక్లోన్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పోలీసు, రెవెన్యూ, ఎంపిడిఓ, గ్రామ కార్యదర్శులు, ఇతర శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఎప్పటికప్పుడు సహాయం అందించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని కోరారు. ఎటువంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తహశీల్దార్ చెప్పారు. అత్యవసర సమయాల్లో ఉపయోగించే మందులు, నిత్యావసర వస్తువులు అన్నింటినీ సంబంధిత శాఖల వారు సమకూర్చుకోవాలని ఆయన తెలిపారు.

## భవిత కేంద్రంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం

**కోట, డిసెంబర్ 2 ప్రభాతవార్త**
కోటలోని భవిత కేంద్రంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోట కోర్టు న్యాయమూర్తి సిహెచ్ భరత్‌కమల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులు వెనుకబాటుకు గురికాకుండా వారితో ఆత్మస్థైర్యం పెంపొందించి, సమాజంలో వారికంటూ ఒక సుస్థిరమైన స్థానం ఏర్పాటు చేసేలా ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటారని తెలిపారు. ఎంఇఓ మస్తానయ్య మాట్లాడుతూ స్థిరమైన సమాజం కోసం అందరినీ కలుపుకొని వైకల్యం ఉన్న వ్యక్తులలో నాయకత్వం, భాగస్వామ్యం పెంపొందించడానికి ఈ రోజున ప్రపంచం మొత్తం జరుపుకుంటుందని తెలిపారు. ఎంపిడిఓ భవాని మాట్లాడుతూ దివానయంగులు సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పరంగా వికలాంగుల ఎదుగుదలను ప్రోత్సహించేలా ఈ దినోత్సవం ప్రయత్నిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు, వారి తల్లిదండ్రులకు స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. మధ్యాహ్నం భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో సహిత విద్య ఉపాధ్యాయులు ఇ.కనిష్క, పి.పల్లవి, భవిత కేంద్రం సిజివి పి.రేణుక, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతు బిడ్డ నేదురుమల్లి హరిశ్చంద్రారెడ్డికి నీరాజనం

– ఆనందంలో 13 గ్రామాల రైతులు



**కోట, డిసెంబర్ 2 ప్రభాతవార్త**
రైతు బిడ్డ, రైతు కుటుంబం నుంచి వచ్చిన యువ నాయకుడు ఆయనే.. నేదురుమల్లి హరిశ్చంద్రారెడ్డి రైతులపాలిట ఆపద్బాంధవుడుగా నిలిచి కోట, చిల్లకూరు మండలాల రైతుల నుంచి నీరాజనాలు అందుకుంటున్నారు. కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం పెన్నక్క చెరువుకు పారుదల కాలువ అయిన రాపు కాలువ ముళ్ల పొదలతో, పిచ్చి మొక్కలతో నిండిపోయి ఉండేది. దీంతో వర్షాకాలంలో వరద ప్రవాహం వస్తే పెన్నక్క చెరువుకు నీళ్లు రావని ముందుచూపుతో ఆలోచించిన ఆ యువ రైతు హరిశ్చంద్రారెడ్డి తన సొంత నిధులతో జెసిబి సహాయంతో ఇంజనీర్ల పర్యవేక్షణలో కాలువను మరమ్మతులు చేయించారు. దీంతో అనుకోకుండా కురుస్తున్న వర్షాలకు గత వారంరోజుల నుంచి పెన్నక్క చెరువు జలకళ సంతరించుకుంది. ఈ రబీ సీజన్‌లో పంటలు పుష్కలంగా పండించుకోవచ్చని ఆయకట్టు చెరువు పరిధిలోని రైతులు ఆనందంలో ఉన్నారు. కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం, చెందోడు, అగ్రహారం, చంద్రశేఖరపురం, చిట్టేడు, చిల్లకూరు మండలం పల్లమాల, వల్లిపేడు, అన్నంబాక తదితర గ్రామాల రైతులు హరిశ్చంద్రారెడ్డి కృషిని అభినందిస్తున్నారు. గతంలో కూడా పంటలు ఎండిపోతున్న సమయంలో తెలుగుగంగ అధికారులతో మాట్లాడి తెలుగుగంగ కాలువ ద్వారా నీటిని తీసుకొచ్చిన పంటలను కాపాడిన ఆపద్భాంధవుడని వారు గుర్తు చేస్తున్నారు.

## ఓటర్స్ తొలగింపు ఎమ్మార్వోకు కంప్లైంట్

టిడిపి నేతలు

**బాలాయపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
బాలాయపల్లి మండలం రామాపురం గ్రామంలో 14 మంది ఓట్లను తొలగించేందుకు నోటీసులు జారీ చేశారంటూ టిడిపి నేతలు మండల పార్టీ అధ్యక్షుడు రావి మస్తాన్ నాయుడు, టిడిపి నేతలు కె. రామచంద్ర నాయుడు, పల్లెపు ఈశ్వర్‌లు తహశీల్దార్ శ్రీనివాసులకు ఫిర్యాదు చేశారు. నోటీసులు అందుకున్న 14 మంది ఓటర్లు తాము గ్రామంలోనే ఉన్నామని, ఓట్లు తొలగించవద్దని టిడిపి నేతలతో సహా తహశీల్దార్ ఎదుట విన్నవించారు. మండలంలో ఏడు పంచాయితీలలో మొత్తం 150 ఓట్లు అభ్యంతర దరఖాస్తులు ఉన్నాయని వాటన్నిటిని పరిశీలిస్తామన్నారు. రామాపురం బిఎల్ఓ, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని మండల పార్టీ అధ్యక్షులు తహశీల్దార్‌ను కోరారు.

## ఫుట్ ఓవర్ బ్రిడ్జి పున: ప్రారంభించినందుకు ధన్యవాదాలు

డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్

**గూడూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త**



ఎన్నో సంవత్సరాలుగా గూడూరు పట్టణ ప్రజలకు సౌకర్యవంతంగా ఒకటవ పట్టణం నుంచి రెండో పట్టణానికి వెళ్లడానికి రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఎంతో ఉపయోగకరంగా ఉన్న సమయంలో 2019వ సంవత్సరంలో కరోనా కారణం చేత ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జిని మూసి వేయడం జరిగిందన్నారు. అయితే ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి పున: ప్రారంభించడానికి గత నెల 8వ తారీఖున జరిగిన డిఆర్‌యుసిసి మీటింగ్ నందు విజయవాడ డివిజన్ డిఆర్‌యుసిసి సభ్యులు, రోటీరియన్ డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ (బండి శ్యాంసుందరరావు) వ్రాత పూర్వకంగా గూడూరు పట్టణ ప్రజల సమస్యను డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఆనంద పటేల్‌కి తెలపడంతో దానికి స్పందించిన ఆయన ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఇటీవల పున: ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ డిఆర్ఎంకు, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్‌కు, అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్‌కు, గూడూరు స్టేషన్ సూపరింటెండెంట్ పివిరావుకు, గూడూరు రైల్వే స్టేషన్ చీఫ్ కమర్షియల్ సూపర్వైజర్ ఆరేటి వెంకటేశ్వర రావుకు, రైల్వే ఆఫీసర్స్ అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

## తుపాన్ ఎఫెక్ట్ ..కోటలో భారీ వర్షం

**కోట,డిసెంబర్ 2 ప్రభాతవార్త**
అగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ఆదివారానికి తుపాను గా మారి కృష్ణా జిల్లా మచిలీపట్నానికి సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.తుపాను ప్రభావంతో కోట మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తీరంలో సమద్ర కెరటాల ఉద్ధృతి పెరిగింది. రోడ్లన్నీ మండలంలో జలమయం అయ్యాయి. రహదారులపై వర్షం నీరు చేరుతుండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తుపాను హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాగం చరనయలు చేపట్టింది.లోతట్టు ప్రాంత వాసులను అధికారులు అప్రమత్తం చేశారు.

## నిధులు మళ్ళింపుతో అభివృద్ధి శూన్యం

**బంగారుపాళ్యం, డిసెంబర్ 2 ప్రభాతవార్త:**
గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం మళ్ళించుకొంటోందని గుంతూరు సర్పంచ్ ద్రాక్షాయణి, మండల టిడిపి వాణిజ్య విభాగ అధ్యక్షుడు భాష్యం వంశీకృష్ణలు ఆరోపించారు. శనివారం స్థానికి టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిధుల కొరత వల్ల గ్రామీణ ప్రజలకు కనీస వసతులను కల్పించలేకపోతున్నామని ఆరోపించారు. మంచినీరు, మురికికాలువలు, వీది దీపాలు తదితర వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాల్సివుందన్నారు. అయితే ఎమ్మెల్యే ఎంఎస్ బాబు గ్రామానికి విచ్చేసి పంచాయతీల్లో నిధులు మెండుగా వున్నాయని, పనులు చేయించుకోవాలని గ్రామస్తులకు సూచించడం తగదన్నారు. గ్రామ పంచాయతీల్లో నిధుల కొరత వున్న విషయం ప్రతి ఒక్కరికి తెలుసునని చెప్పారు. తాము తమ సొంత డబ్బులు వెచ్చించి పంచాయతీలో పలు పనులు చేపట్టామని, ప్రభుత్వ పరమైన నిధులతో పనులు చేసినా ఇంత వరకు బిల్లులు మంజూరు కాలేదని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వారు ఆరోపించారు. దళితవాడలో మురికి కాలువలు శుభ్రం చేయాలని గ్రామానికి చెందిన రమేష్‌బాబు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళినా ఇప్పటి వరకు ఆయన పట్టించుకోలేదని వారు తెలిపారు.

## పొంచి ఉన్న ప్రమాదం

న ప్రమాదపు టంచుల్లో హోర్డింగ్ బోర్డు రేకు...

రేణిగుంట, డిసెంబరు 2 ప్రభాతవార్త:




రేణిగుంట పాత చెక్‌పోస్టు వద్ద శ్రీ శ్రీనివాస జూనియర్ కాలేజీ ఎదురుగా తిరుపతి–శ్రీకాళహస్తి రహదారిలో రైల్వే అండర్ బ్రిడ్జిపై ఏర్పాటు చేసిన హోర్డింగ్‌కు చెందిన రేకు ఇటీవల కూరుస్తున్న వర్షాలకు అంతకు ముందు కురిసిన మంచుకు బాగా తుప్పు పట్టి ప్రమాద స్థాయికి చేరుకుంది. రేకు దాదాపుగా హోర్డింగ్ నుంచి ఊడిపోయి గాలికి ఊగుతూ ఏ క్షణమైనా కిందకు జారిపోవడానికి లేదా ఎగిరిపోవడానికి సిద్ధంగా ఉంది. రేకు ఏ మాత్రం కిందకు జారితే అది తగిలి ఎంతో మంది గాయపడే అవకాశం ఉంది. శృతి మించితే రేకు తగిలి ప్రయాణికుల నరాలు తెగి ప్రాణాలు పోయే ప్రమాదంకూడా లేకపోలేదని ప్రయాణికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇదెక్కడో ఎవరూ లేని ప్రాంతంలో జరిగిన సంఘటన అనుకుంటే తప్పులో కాలేసినట్లే అనునిత్యం వేలాది వివిధ రకాల వాహనాలు, పాద చారులు ఈ మార్గంలో ప్రయాణిస్తుంటారు. ఏదైనా జరగరాని జరిగితే బాధ్యత ఎవరిది అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. రైల్వే అధికారులను అడగాలా...? రోడ్డు భవనాల శాఖ అధికారులకు చెప్పాలా...? లేక నేషనల్ హైవేస్ అథారిటీస్ అధికారులతో చర్చించాలా....?అనే మీమాంసలో ప్రజలు ఉన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణం హోరింగ్‌ను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## సమిష్టి కృషితో జాతరను విజయవంతం చేద్దాం

శ్రీకాళహస్తి, డిసెంబర్ 2 ప్రభాతవార్త



ఈనెల 5,6తేదీల్లో జరిగే ఏడుగంగమ్మల జాతరను సమిష్టి కృషితో విజయవంతం చేద్దామని శ్రీకాళహస్తీశ్వరాలయ ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ఏడుగంగమ్మల జాతర కమిటీలు, అధికారులతో ముత్యాలమ్మగుడి కళ్యాణమండపంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, అర్బన్ సిఐ అంజూయాదవ్‌లు విచ్చేశారు. ఈసందర్భంగా అంజూరుతారకశ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఏడుగంగమ్మల జాతరను నిర్వహించడం జరుగుతోందన్నారు. జాతర ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు, ఘర్షణలు లేకుండా సమిష్టికృషితో నిర్వహించాలని కోరారు. జాతర కమిటీకి ప్రత్యేక గుర్తింపు ఇచ్చేవిధంగా సారె వారి ద్వారానే తీసుకొస్తామని వారికి సరైన గుర్తింపు గౌరవం ఇస్తున్నామన్నారు. ఆలయం దరపున ఏడుగంగమ్మలకు సారెను సమర్పిస్తామన్నారు. అర్బన్ సిఐ అంజూయాదవ్ మాట్లాడుతూ గంగజాతర సందర్భంగా ట్రాఫిక్‌ను నియంత్రిస్తామని ప్రతి గంగమ్మ వద్ద ఒక ఎస్‌ఐ, కానిస్టేబుల్, ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే నిమజ్జనం సమయంలో కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా ప్రత్యేక బలగాలను రప్పిస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు మాట్లాడుతూ పారిశుద్యంపై ప్రత్యేక చర్యలుతీసుకుంటామని, ఏడుగంగమ్మలు ఏడుచోట్ల నిలచే వరకు జరిగే జంతుబలులను నిషేధిస్తే మంచిదన్నారు. జాతర నిర్వాహక కమిటీ అధ్యక్షులు పోలస్వామి స్వర్ణమూర్తి మాట్లాడుతూ జాతర నిర్వహణకు అన్నిశాఖలు సహకరించాలని కోరారు. గంగమ్మలు మూలస్థానాలు చేరుకోవడంలో ఆలస్యం కాకుండా ఈఏడాది అమ్మవారి అభిషేకాన్ని రాత్రి పదిగంటలకే చేపట్టి 12ః30గంటలకు గంగమ్మలు మూలస్థానాలకు బయలుదేరే విధంగా చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంజూరుబాలసుబ్రమణ్యం, ఏడుగంగమ్మల జాతర కమిటీ సభ్యులు సెన్నీరుకుప్పంశేఖర్, మొగరాలగణేష్, కోళ్ళూరుహరనాథ్‌నాయుడు, పాలమంగళంసురేష్, గురుకుల్‌రవి, శంకర్, జలకంకిషోర్, గురుమూర్తి, విజయకుమార్, బాల, బాలగౌడ్, యువకిషోర్, రవి, కిరణ్, ప్రభాకర్, బుగ్గహరి లక్ష్మిపతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫానుతో జాగ్రత్తలు-కంట్రోల్‌రూం ఏర్పాటు

తొట్టంబేడు, డిసెంబర్ 2 ప్రభాతవార్త



గత నాలుగు రోజులుగా కురుస్తున్న నవర్షాల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తొట్టంబేడు మండల కార్యాలయంలో కంట్రోల్‌రూంను ఏర్పాటుచేసినట్లు తహశీల్దార్ యర్రంరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎలాంటి ఇబ్బంది లేదని ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని గుర్తించడంతో పాటు దళితవాడల్లో నివాసం ఉంటున్న వారిపై ప్రత్యేక దృష్టిసారించామన్నారు. ఎవ్వరికి ఇబ్బందులు వచ్చినా వెంటనే కంట్రోల్‌రూం నంబర్ 9491077046 నంబర్‌కు పోన్‌చేయాలన్నారు. మండలంలోని 41రెవెన్యూ గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ ఎప్పటికప్పుడు చేపట్టాలని సంబందిత విఆర్‌ఓలను, సచివాలయ సిబ్బందిని ఆదేశించామని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విఆర్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులు సచివాలయాల్లోనే అందుబాటులో ఉండాలని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తమకు తెలియజేయాలన్నారు. బుధవారం రాత్రి వరకు మండలంలో ఎడరపి లేని వర్షం కురుస్తోంది. నేటి నుంచి మూడు రోజుల పాటు తుఫాను ప్రభావం ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

-వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ దిశానిర్దేశం



శ్రీకాళహస్తి, డిసెంబర్ 2 ప్రభాతవార్త

రానున్న 72గంటల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి వీడియో కాన్ఫరెన్సు ద్వారా శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్‌కు పలు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ రమేష్‌బాబు మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడ సమస్య వచ్చిన వెంటనే పరిష్కరించాలని తుఫాను ముప్పు తొలగేంత వరకు అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. పట్టణంలో ఎక్కడ ఏ సమస్య వచ్చిన వెంటనే పరిష్కరించాలని పట్టణ ప్రజలు అత్యవసర దృష్ట్యా నీటి సరఫరాలో ఎలాంటి అవాంతరాలు కలిగిత డిఈఈ ఆర్.లలిత 9000030436, ఎఈ వి.సాయి సింధు 9100929870, పారిశుద్య విభాగంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇ. శ్రీనివాసులు 9000060797, బాలక్రిష్ణ శానిటరీ ఇన్‌స్పెక్టర్ 8919351660లకు తెలియజేయాలన్నారు. అదేవిధంగా పురపాలక సంఘ కార్యాలయంలో కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి 24గంటలు ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండేవిధంగా చర్యలుతీసుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా కాల్ సెంటర్ అధికారు ఎం.షర్మిలబేగం, జూనియర్ సఅసిస్టెంట్, షాజహాన్ 9908799039, కె.దివ్యహాసిని, మొహిద్దీన్ 8978219995, ఎం.శ్రీనివాసులు, షెహన్‌షా 9885307393లకు సమాచారం అందించాలన్నారు.

## వ్యక్తి అదృశ్యం

చిత్తూరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త:

చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యం అయ్యాడు. ఎస్‌ఐ మల్లికార్జున్ వివరాల మేరకు ఇందిరమ్మ కాలనీలో నివాసం వుంటున్న శ్రీనివాసులు(59) గాంధీరోడ్డులోని ఎలాన్ మోటర్, పంప్స్ దుకాణంలో విధులు నిర్వహిస్తుండేవాడు. ఈ క్రమంలో గత నెల 27వ తేదీన కడపకు సేల్స్ పనిపై వెళ్ళిన శ్రీనివాసులు అపై రాలేదు. ఈ క్రమంలో శ్రీనివాసులు భార్య, పిల్లలు కడప వెళ్ళి వెతికినప్పటికి ఫలితం లేకపోవడంతో చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ మల్లికార్జున్ తెలిపారు.

## మానసిక దృఢత్వమే ఆరోగ్యానికి సోపానం...డాక్టర్ రమాదేవి గౌరీనేని

రేణిగుంట, డిసెంబరు 2 ప్రభాతవార్త:




మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే అన్ని అనారోగ్యాలను జయించి ఆరోగ్యవంతంగా ఉండగలమని అమర ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. గౌరినేని రమాదేవి అన్నారు. రేణిగుంట మండల శివారులోని ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో సీఐఐ–ఐడబ్ల్యుఎన్ ఆంధ్రప్రదేశ్ మూడవ ఆరోగ్య సమావేశాలు శనివారం ఘనంగా ముగిశాయి. సమావేశంలో ప్రముఖ వైద్యనిపుణులు డా. రమాదేవి గౌరినేని(అమర ఆస్పత్రి), వరప్రసాద్ గౌరినేని(అమర ఆస్పత్రి), లక్ష్మి ముక్కవల్లి, అనుపమ, నీరజ పగడపాటి, అనుపమ తోట, వనజాక్షి, శ్రీకళ, సునీత, కళాశాల ప్రిన్సిపాల్ డా. సుధాకర్ తదితరులు మహిళలు, విద్యార్థులకు దైనందిక జీవితంలో ఉపయోగపడే అనేక విషయాలను వివరించారు. భావోద్వేగ శ్రేయస్సు, మానసిక ఆరోగ్యం, స్థితిస్థాపతక, ఆధ్యాతినమక ఆరోగ్యం, చర్మ సౌందర్యం, నిద్ర ప్రాముఖ్యత, మహిళల ఆరోగ్యం,జీవనశైలి తదితర అంశాలపై కూలంకుషంగా తెలియజేశారు. కార్యక్రమం అమర ఆస్పత్రి ఆధ్వర్యంలో జరిగినట్టు ఆస్పత్రి యాజమాన్యం తెలిపింది.

## ఓటర్లు జాబితాలో పేర్లు చెక్

తిరుమల,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:



ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాలో ఓటరు పేరు మార్పు,చేర్పులపై తనిఖీ చేస్తున్న బిఎల్‌ఓలు. తిరుమలలోని ఎస్వీ ఉన్నతపాఠశాల పోలింగ్ కేంద్రానికి సంబంధించి ఓటర్ల నుండి శనివారం వివరాలు పరిశీలించారు.

## విద్యుత్ వినియోగదారులు ప్రమాదాల అప్రమత్తంగా ఉండాలి

వరదయ్యపాళెం,డిసెంబర్ 2 ప్రభాతవార్త

వర్షాలు కురుస్తున్న నేపద్యంలో విద్యుత్ వినియోగాదారులు ఏంతో అప్రత్తమంగా ఉండాలని వరదయ్యపళెం విద్యుత్ శాఖ ఎఇ,శివ ప్రసాద్ ఒక ప్రకనటలో కోరారు. వర్ష కాలంలో నీళ్లులో మోటార్లు మునిగి పోయి ఉంటాయని స్టార్టర్లు డబ్బాలు తడిసి ఉంటాయిని ,సర్వీస్ వైర్లు తెగిపోయి ఉంటాయనిఅందువలన వాటిని వెంటనే ముట్టకొకుడదన్నారు. గాలికి విద్యుత్ స్తంబాలు వంగి పోయి ఉంటాయని మంల ప్రజలు ఏంతో ముందు చూపుతో ఉండాలని కోరారు. తీగలు చెట్లుపై పడి సరాపరా ఉంటుందని గమనించుకోవాలన్నారు

## లోక పౌండేషన్ సేవలు అభినందనయం

వరదయ్యపాళెం,డిసెంబర్ 2 ప్రభాతవార్త

మండలంలోని లోక పౌండేషన్ విద్యార్దులకు అందిస్తున్న సేవలు వెల కట్టలేమని బత్తలపురం ప్రధానోపాధ్యాయులు పరమేశ్వరయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని బత్తలపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో లోక పౌండేషన్ ఆధ్వరంలో పరద పట్టలు, అనేష్ పంపిణీ అందచేశారు. విద్యార్దులు నెల పై కూర్చుఉండటాని వారు చూశారని, దీంతో ఆసంస్థ స్పందంచి పరదా పటాటలను స్కూల్‌కు వితరణగా ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో లోకపౌండేషన్ వైస్ ప్రెసెడెంట్ లోకేష్ దాసజి పాల్గొన్నారు.

## బాధితులకు పెన్షన్ వితరణ

వరదయ్యపాళెం,2 డిసెంబర్ ప్రభాతవార్త

వరదయ్యపాళెం మండలంలోని ఉత్తమ పాందురు సచివాలయంలో ఎడ్యుకేషన్ అసిస్టెంట్ సురేష్ క్యాన్సర్ వ్యాది తో బాదుపడుతున్న లక్ష్మికి తన సొంత నగదును అంద చేశారు. మరో బాధితులు రాలు రాణికి కూడా కొంత నగదును అంద చేశారు. ఈసందర్బంగా బాధితులు మాట్లాడుతూ తాము ఉత్తమపాందురు సచివాలయంకు రుణ పడి ఉంటామని వారు పేర్కొన్నారు.

## సమ్మె నోటీసు ఇచ్చిన అంగన్‌వాడి కార్యకర్తలు

విజయపురం, డిసెంబరు 2 ప్రభాతవార్త :

ఈ నెల 8వ తేదీ నుంచి అంగన్‌వాడిలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మె నోటీసును శనివారం తహశీల్దారు వెంకట్రాయలుకు కార్యకర్తలు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు చాముండేశ్వరి, హైమావతి, జ్యోతి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వల యోజన పథకంలో గ్యాస్ కనెక్షన్ పంపిణీ

విజయపురం, డిసెంబరు 2 ప్రభాతవార్త :




ఉజ్వల యోజన పథకంలో భాగంగా శనివారం భారత్ గ్యాస్ ఏజెన్సీస్ యజమాని ప్రేమ్‌కుమార్ స్థానిక మహిళలకు గ్యాస్ కనెక్షన్‌లను ఎంపిడిఒ చంద్రమౌళి చేతుల మీదుగా పంపిణీ చేశారు. వీక్షిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని మండలంలోని గంగమాంబాపురంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత వున్న ప్రతి ఒక్కరికీ ఉజ్వల యోజన పథకం కింద ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం గ్యాస్ కనెక్షన్ వున్నవారు ఈకెవైసి చేసుకోవాలన్నారు. అనంతరం డ్రోన్ ద్వారా మందులు పిచికారి విధానం ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎఒ రజనీకుమారి, ఎంఇఒ ఆంజనేయులు, కేంద్ర బృందం సభ్యులు పాల్గొన్నారు.

## సమ్మె నోటీసు ఇచ్చిన అంగన్‌వాడి కార్యకర్తలు

విజయపురం, డిసెంబరు 2 ప్రభాతవార్త :

ఈ నెల 8వ తేదీ నుంచి అంగన్‌వాడిలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మె నోటీసును శనివారం తహశీల్దారు వెంకట్రాయలుకు కార్యకర్తలు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు చాముండేశ్వరి, హైమావతి, జ్యోతి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## చెరువును తలపిస్తున్న రెవిన్యూకార్యాలయ ప్రాంగణం

సత్యవేడు, డిశంబరు 02, ప్రభాతవార్త :



మించన్ తుఫాన్ ప్రభావంతో నిర్విరామంగా కురుస్తున్న వర్షాలకు సత్యవేడు రెవిన్యూ కార్యాలయ ప్రాంగణం నీటితో నిండి చెరువును తలపిస్తోన్నది. రెవిన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న తహసిల్దార్, సిబ్బందితో పాటు పక్కనే ఉన్న జూనియర్ సివిల్‌కోర్టు వారు, కార్యాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బందులను ఎదుర్కోంటున్న పరిస్థితి ఉంది. గ్రావెల్ క్వారీలకు ఆగమేఘాలపై అనుమతులు ఇస్తున్న అధికారులు, ఇక్కడి కార్యాలయం ముందు ప్రాంగణంలో ఒక తట్టెడు గ్రావెల్ మన్నును పోసి సమస్యను పరిష్కరించలేకున్నారని స్థానికులు వాపోతున్నారు. ఇక మండలంలో అయితే కొన్ని రోడ్ల నిర్మాణ పనులు శిలా ఫలకాలకే పరిమితమయ్యాయి. సంక్షేమపథకాలు పేర్లు చెప్పుకుని ప్రజల్లో తిరగడం తప్పా, ప్రజలకు ఏమి అభివృద్ధి చేశారు అని ఒకవైపు ప్రతి పక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు చొరవచూపి ఖచీసం రెవిన్యూ కార్యాలయ ప్రాంగణంకు మరమ్మత్తులు చేయాలని మండల వాసులు కోరుతున్నారు.

# తిరుపతి డివిజన్

## మేము పంబల, పంబడం కులస్తులం కాదు.....

... మమ్మల్ని పద్మశాలీలుగానే గుర్తించండి

-జిల్లా కలెక్టర్‌ను కొరిన ఎగువ, దిగువ చేనేతపల్లి గ్రామస్తులు

తిరుపతిరూరల్, డిసెంబర్02 ప్రభాతవార్త:



మా పూర్వీకుల కాలం నుండి మేము చేనేత కులవృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్నామని, మేము పద్మశాలి కులస్తులమని, మా పేదరికాన్ని చూసి, ఉపాధ్యాయులు పాఠశాలలో మా పిల్లలను పంబ, పంబడ, ఎస్సీలుగా నమోదు చేసారని, కుల గణనలో యాధావిధిగా మమ్మల్ని పద్మశాలి కులస్తులుగా గుర్తించాలని తిరుపతిరూరల్ కుంట్రపాకం పంచాయతీ ఎగువ, దిగువ చేనేతపల్లి గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేసారు. పద్మశాలి కులస్తుల ఆర్థిక వెనకబాటును చూసి అప్పట్లో స్కాలర్ షిప్‌ల కోసం కులాన్ని మార్చివేసారని, 120 సంవత్సరాలుగా మేము పద్మశాలిగా కులస్తులుగా ఉన్నామని తెలిపారు. పంబ, పంబడం, ఎస్సీలుగా కాకుండా మా పూర్వీక కులమైన పద్మశాలిగా మమ్మల్ని గుర్తించాలని పలుమార్లు గ్రామస్తులందరం తహశీల్దార్‌కు, కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. రెవెన్యూ రికార్డులో కూడా ఎగువ చేనేతపల్లి, దిగువ చేనేతపల్లి, కొత్త ఇండ్లుగా నమోదై ఉందని, మా పూర్వీకుల కులాన్ని, రెవెన్యూ రికార్డులను పరిశీలించి మమ్మల్ని పద్మశాలిలుగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులస్తులు కందాల పట్టాభి, కన్నయ్య, జ్యోతిప్రకాష్, వి.చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతతో కూడిన ఓటరు జాబితా సిద్ధం చేయండి..!



తహశీల్దార్ శిరీషా

చంద్రగిరి, డిశంబర్ 2 ప్రభాతవార్త:

స్వచ్ఛతతో కూడిన ఓటరు జాబితాను సిద్ధం చేయాలని తహశీల్దార్ శిరీషా బూత్‌లెవెల్ ఆఫీసర్లను ఆదేశించారు. జాతీయ ఎన్నికల కమీషన్ డిశంబర్ 2, 3 తేదీలలో దేశ వ్యాప్తంగా "ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలన" కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని నరశింగాపురం, జడ్పీ హై సూల్లోని పోలింగ్ కేంద్రాన్ని శనివారం తహశీల్దార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ స్పెషల్ క్లైమ్‌లు స్వీకరించాలన్నారు. మీ పోలింగ్ కేంద్రం పరిధిలో చనిపోయిన వారి పేర్లు, వలస వెళ్ళిన వారి పేర్లు, అనర్హుల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ వుండకూడదన్నారు. అర్హత వున్నప్పటికీ ఓటరు జాబితాలో పేరు లేని వారి నుండి ఫారం–6 తీసుకోవాలన్నారు. అదేవిధంగా అనర్హులైన వారి పేర్లు ఏదైనా చిరునామాతో చేర్చబడినట్లయితే వెంటనే సదరు యజమాని నుండి ఫారం–7 తీసుకుని తొలగించాలన్నారు. ఈ రెండు రోజులు ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వాస్తవ రూపమైన ఓటరు జాబితాను రూపొందించాలన్నారు. ఈ క్రమంలో గ్రామస్థుల నుండి 5 క్లైమ్‌లు రావడంతో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌ఓ విజయ్, మహిళా పోలీసు కె.లైలా, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయంలో అన్నదానంపై భక్తుల సంతృప్తి



నారాయణవనం, డిసెంబర్ 2 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని నారాయణవనంలో ప్రసిద్ది చెందిన టిటిడి ఆలయం పద్మావతీదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరుని ఆలయంలో ప్రతి శుక్ర, శనివారం స్వామి అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇద్దరు దాతల సాయంతో అన్నదానం కార్యక్రమం గత రెండున్నర నెలలుగా విజయవంతంగా జరుగుతున్నట్టు ఆలయ పర్యవేక్షకులు నాగరాజు తెలిపారు. పుత్తూరు పట్టణంలోని ఎల్‌విసి సమీపంలోని శ్రీకృష్ణ గ్రాండ్ హోటల్ యజమాని బాబు దంపతులు ప్రతి శనివారం సుమారు 250మంది భక్తులకు ఉచితంగా అన్నదానం చేస్తున్నారు. గత రెండున్నర నెలలుగా ప్రతి శనివారం మధ్యాహ్నం 12గంటలకు అన్నదానం అందించి ఎంతో భక్తుల ఆకలిని తీరుస్తున్నారు. ఇటీవల శుక్రవారం కూడా ఓ భక్తుడు అన్నదానం అందించడానికి ముందుకు రావడంతో జరుగుతున్నది. మరింత మంది శ్రీవారి భక్తులు లేదా దాతలు ముందుకు వస్తే ప్రతి రోజు పెట్టడానికి టిటిడికి అభ్యంతరం లేదన్నారు. కావున దాతలు సాయం తప్పని సరి అన్నారు.

## భక్తులకు అందుబాటులో టిటిడి క్యాలెండర్లు, డైరీలు

నారాయణవనం, డిసెంబర్ 2 ప్రభాతవార్త :



మండలకేంద్రంలో ప్రసిద్ది చెందిన టిటిడి ఆలయం పద్మావతీదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరుని ఆలయంలో భక్తులకు అందుబాటు 2024వ సంవత్సరానికి సంబందించిన టిటిడి డైరీలు, క్యాలెండర్లను శనివారం నుంచి అమ్మకానికి పెట్టినట్టు ఆలయ పర్యవేక్షకులు నాగరాజు తెలిపారు. డైరీ 150, పెద్ద క్యాలెండర్ 130, చిన్న క్యాలెండర్లు కూడా వున్నట్టు చెప్పారు. కావాల్సిన భక్తులు ఆలయంలో కొనుగోళు చేసుకోవచ్చున్నారు.

## వర్షాలు కురుస్తున్న కారణంగా మామిడిలో జాగ్రత్తలు పాటించాలి

ఉద్యాన అధికారి సౌజన్య

పుత్తూరురూరల్, డిసెంబరు 2 ప్రభాతవార్త:



ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు కారణంగా మామిడిలో జాగ్రత్తలు పాటించాలని పుత్తూరు ఉద్యాన అధికారి వెంకట సౌజన్య తెలిపారు. శనివారం ఆమె పుత్తూరు మండలంలో చిన్నరాజుకుప్పం మామిడి తోటలను పర్యటించి ముందస్తు రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్క చుట్టూ డబుల్ రింగ్ పద్ధతి ద్వారా పాదులు ఏర్పాటు చేయడం వలన నీటి నిలువను చెట్టు మొదలు వద్ద నీరు నిలవకుండా నివారించవచ్చు. తద్వారా సరైన సమయంలో మొక్కలు పూత వచ్చి అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు. వర్ష సూచన ఉన్న ప్రాంతాల్లో పైపాటి నీరు అందించడం ఆపేయాలని, వర్షాల ప్రభావం వలన పక్షికన్ను తెగులు వచ్చే ఆస్కారం ఉన్నందున ప్రొఫినేబ్ జెడ్‌ఎన్ ప్లస్ 1 గ్రాం, కార్బండిజాం ఒక గ్రామం లేదా అమేస్టార్ ఒక గ్రామం ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. బాక్టీరియా ఆకు మచ్చ ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉన్నందున దీనిని రాకుండా జాగ్రత్త పడాలని, సీవోసీ పది గ్రాములు స్ట్రెప్రోమైసిన్ లేదా ఆగ్రో మైసిన్ 6 గ్రాములు 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి ప్రతి 15 రోజులు ఒక్కసారి పిచికారి చేయడం వలన తెగుళ్ళ నుంచి ముందస్తుగా మామిడిపంటను కాపాడుకోవచ్చని రైతులకు సూచనలు ఇచ్చారు.

# సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదు

**- పునరావాస కేంద్రాల ఏర్పాటుకు సిద్ధంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి ఆదేశం - కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌కు కోటలో హాజరైన అధికారులు**

కోట, డిసెంబర్ 2 ప్రభాతవార్త : నెల్లూరు-చెన్నై మధ్య తుఫాన్ తీరం దాటే అవకాశం ఉందని, పడమట దిశగా మారితే ప్రభావం తిరుపతి జిల్లాపై అధికంగా ఉంటుందని, పునరావాస ఏర్పాట్లు సిద్ధం చేయాలని ప్రభుత్వ అధికారులు, సిబ్బంది సెలవుల్లో ఉంటే వెంటనే విధుల్లో చేరి అందుబాటులో ఉండాలని తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి ఆదేశించారు. శనివారం ఉదయం తిరుపతి కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో, డివిజన్, మండల స్థాయి అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కోటలో ఎంపిడిఓ భవాని, ఎస్ఐ పుల్లారావు, ఇరిగేషన్ అధికారులు, వ్యవసాయాధికారి నిరంజన్‌కుమార్, ఇతర అధికారులు హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ మిచాంగ్ తుఫాన్ ప్రభావం ఈ నెల 3, 4, 5 తేదీల్లో ఉంటుందని, ఇప్పటికే జిల్లాలో వర్షాలు పడుతున్నాయని తెలిపారు. అధికారులు 24 గంటలూ అందుబాటులో ఉండాలన్నారు. డివిజన్, మండల స్థాయిలలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి అవసరం ఉన్న చోట చేపట్టాల్సిన పునరావాస కేంద్రాలు, లోతట్టు ప్రాంతాల వారిని గుర్తించి అప్రమత్తం చేయాలన్నారు.

## సైక్లోన్‌కు అధికారులు అప్రమత్తంగా ఉండాలి



అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్

వాకాడు, డిసెంబర్ 2, ప్రభాతవార్త : మిచౌంగ్ తుఫాన్ ప్రభావంకు ముందస్తు చర్యలు తీసుకుని అధికారులు అప్రమత్తంగా ఉండాలని శనివారం జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి వీడియో కాన్ఫరెన్స్ తెలియజేసారు. తుఫాను ముంచుకొస్తున్న సందర్భంగా అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని ఆ ఆయా ప్రాంతాలలో ప్రజలకు కావాల్సినటువంటి నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అదే విధంగా వైద్య సిబ్బంది, తప్పనిసరిగా ఉండాలన్నారు. మండల స్థాయి హెడ్ క్వార్టర్‌లో అధికారులు ఉండాలన్నారు. సైక్లోన్ ప్రభావం వల్ల ఎప్పటికప్పుడు ఆయా గ్రామాలలో పూర్తి సమాచారంతో ఉండాలని కలెక్టర్ సూచించారు. సైక్లోన్ కారణం వలన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారుల మీద ఉందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో తహాశీల్దార్ ఎస్‌వి నరసింహారావు, ఎంపిడిఓ గోపినాథ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, సెబ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసన్న లక్ష్మి, ఇరిగేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్బారావు, టిఆర్ఎస్ కిరణ్, సబ్ ఇన్స్పెక్టర్ రఘునాథ్, వైద్య అధికారులు రామకృష్ణ, ఎంఈఓ నసీం భాష, మండల స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కోసం సిఎం అహర్నిశలు కృషి

**- భూపంపిణీ కార్యక్రమంలో రైతులకు అసైన్డ్ పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎంఎస్ బాబు**



పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్

బంగారుపాళ్యం, డిసెంబర్ 2 ప్రభాతవార్త: పేదల సంక్షేమం కోసం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు పేర్కొన్నారు. బంగారుపాళ్యంలోని ఎస్‌ఎల్‌వి కళ్యాణ మండపంలో శనివారం ఎమ్మెల్యే ఎంఎస్ బాబు జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులుతో కలిసి భూపంపిణీ కార్యక్రమంలో పేద రైతులకు అసైన్డ్ పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ కార్యక్రమం ద్వారా నియోజకవర్గ పరిధిలో 765 మంది రైతులకు 850 ఎకరాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికి భూమిపై హక్కు కల్పిస్తూ పట్టాలు మంజూరు చేయడం ఆనందంగా వుందన్నారు. జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ భూ పంపిణీ కార్యక్రమం పేదలకు వరం లాంటిదన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ పథకం ద్వారా అర్హులైన వారికి పట్టాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకంలో లబ్ది పొందిన రైతులు భూములను అభివృద్ధి చేసుకొని ముందడుగు వేయాలన్నారు. ప్రభుత్వం 20 సంవత్సరాల పాటు అనుభవంలో వున్న అసైన్‌మెంట్ పట్టా భూములకు శాశ్వత భూహక్కు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ పథకం ద్వారా 50 వేల మందికి లబ్ది చేకూరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఆర్డీఓ చిన్నయ్య, పలమనేరు ఆర్డీఓ మనోజ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ ఛైర్మన్ ఎంబి కుమార్‌రాజా, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపిపి అమరావతి, జడ్పీటిసీ సోమశేఖర్, ఎఎంసి ఛైర్మన్ నారే సోమశేఖర్, ఇన్‌ఛార్జీ తహసిల్దారు అనిల్‌కుమార్‌రెడ్డి, ఇన్‌ఛార్జీ ఎంపిడిఓ హరిప్రసాద్‌రెడ్డి, వివిధ మండలాలకు చెందిన ఎంపిడిఓలు, తహసిల్దార్లు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## చెట్టును ఢీకొన్న లారీ : డ్రైవర్‌కుగాయాలు



చౌడేపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త : చెట్టును లారీ ఢీకొని డ్రైవర్‌కు గాయాలైన సంఘటన శనివారం చౌడేపల్లిలో చోటు చేసుకొంది. చౌడేపల్లి-పుంగనూరు ప్రధాన రహదారిలో చౌడేపల్లి వైపు కోళ్ళదాణాను తరలించుకొని వస్తున్న లారీ పెద్దయల్లకుంట్ల మలుపు వద్ద అదుపుతప్పి రోడ్డుపక్కనేవున్న చింతచెట్టును ఢీకొన్నది. ఈప్రమాదంలో చిత్తూరు ఎస్టేట్‌కు చెందిన లారీడ్రైవర్ ప్రభు(30)కు గాయాలయ్యాయి. గాయపడ్డ అతన్ని స్థానికులు 108సేవల ద్వారా పుంగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## శాస్త్రసోక్తంగా కమలాంజనేయస్వామికి ఆకుపూజ



చౌడేపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త : స్థానిక బస్టాండు వద్దగల కమలాంజనేయస్వామికి ఆకుపూజను శాస్త్రోక్తంగా జరిగింది. ఉదయాన్నే ప్రధానార్చకుడు వశిష్టాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి విశేష అభిషేకం, ఆకుపూజగావించారు. కార్తీకశనివారం విశేష సంఖ్యలో భక్తులు కమలాంజనేయస్వామిని దర్శించుకొన్నారు. అనంతరం పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు.

## జాతీయ స్థాయికి ఎదగడం అభినందనీయం




గూడూరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త : గూడూరు పట్టణానికి చెందిన దివ్యాంగుడు అవినాష్ జాతీయ స్థాయిలో క్రికెట్ జట్టులో స్థానం సంపాదించి దేశం తరపున ఆడడం గర్వకారణంగా ఉందని సీనియర్ రోటేరియన్, వైకాపా సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాలు ఆడిటోరియంలో దివ్యాంగుడు అవినాష్ జాతీయ స్థాయిలో క్రికెట్ జట్టుకు ఎంపిక కావడంతో రోటరీ క్లబ్ వెస్ట్ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైకాపా సిఈసి సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, క్లబ్ ప్రతినిధులు కలిసి అవినాష్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం నగదు ప్రోత్సాహకం అందజేసారు. ఈ సందర్భంగా ఎల్లసిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత క్రికెట్ పై మక్కువ చూపుతున్నారన్నారు. గూడూరుకు చెందిన క్రీడాకారుడు అవినాష్ క్రికెట్‌లో రాణించడం అభినందనీయమని పేర్కొన్నారు. క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కళ్యాణ వేంకటేశ్వరునికి ఘనంగా ఊంజల్‌సేవ



నారాయణవనం, డిసెంబర్ 2 ప్రభాతవార్త : నారాయణవనంలోని కల్యాణవెంకటేశ్వరుని ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. అంతకు ముందు అమ్మవారిని,స్వామివారిని సుప్రభాత సేవలతో మేల్కొలిపి సుగంధద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సుమనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం తిరుచ్చివాహనంపై అదిరోహించి ఊరేగించారు. అనంతరం 5 గంటల నుంచి గంట పాటు ఊంజల్‌సేవ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని టెంకాయ హారతులు, నైవేద్యం సమర్పించుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నెయ్యి దీపాలను వెలిగించారు. టిటిడి అధికారులు భక్తులకు అమ్మవారి ప్రసాదాలను అందించారు. ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, ఆర్జితం ఇన్స్‌పెక్టర్ భరత్, సిబ్బంది కైలాసం, అర్చకులు పాల్గొన్నారు.

## ఎడతెరప లేక కురుస్తున్న వర్షంతో జనం అతలాకుతలం..!



నారాయణవనం, డిసెంబర్ 2 ప్రభాతవార్త : ఇటీవల కురుస్తున్న వర్షానికి మండలంలోని అరణ్యకండ్రిగ పంచాయతీ కైలాసనాథకోనలోని జలపాతంలో వర్షపునీరు అధికంగా ప్రవహిస్తున్నది. సుమారు 120 అడుగుల ఎత్తు నుంచి జలపాతం దుముకుతుండడంతో పర్యాటకులు, భక్తులతో కోనలో సందడి నెలకొంది. గతంలో కన్న ప్రస్తుతం జలపాతంలో నీరు ఎక్కువగా పడుతున్నది. జలపాతంలో స్నానం చేయడానికి ఎవ్వరిని అనుమతించడం లేదు. పర్యాటకులు, భక్తులు ఇక్కడ స్నానం చేస్తున్నారు. భీమునిచెరువు బి జయప్రకాష్ అనే వ్యక్తికి చెందిన పెంకిటిళ్లు వర్షానికి కూలిపోయింది. ఇదే సమయంలో ఎవ్వరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది . ఇకపోతే కురుస్తున్న వర్షంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి సేవలో విదేశీ భక్తులు



రేణిగుంట, డిసెంబర్ 2 ప్రభాతవార్త: రేణిగుంటలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి జ్ఞానపీఠాన్ని జర్మనీకిచెందిన పరమహంస విశ్వానంద స్వామి తన శిష్య బృందంతో శనివారం సందర్శించి అమ్మ వారిని దర్శించుకున్నారు. ఫ్రాన్స్, మారిషస్, ఇటలీ, ఆస్ట్రేలియా, రష్యా దేశాల నుంచి సుమారు 120 మంది శిష్యులు అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి జ్ఞానపీఠం పీఠాధిపతి మూర్తి స్వామి పూర్ణకుంభాలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించి అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. అమ్మవారి దివ్య మంగళమూర్తి చాలా మహిమాన్వితురాలుగా సాక్షాత్కరిస్తున్నదని పరమహంస విశ్వనందస్వామి భక్తి పూర్వక భాషలో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా తెలియజేశారు.

## వెంకన్న ఆశీస్సులతో సంతోషంగా ఉండాలి



తిరుమల, డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచిజరగాలని స్వామి వారిని ప్రార్థించినట్లు ప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయం మంత్రి ఆర్‌కె రోజా, డిఐజి గోపీనాథజెట్టీ వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలిసి విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. డిఐజి గోపీనాథ్‌జెట్టీ వెంట టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్ ఉన్నారు.

## దుస్థితిలో శ్రీసిటీ సెజ్ గ్రామాల రోడ్లు

**-గ్రామస్తులు, పరిశ్రమల కార్మికులకు తప్పని ఇక్కట్లు**



సత్యవేడు, డిసెంబర్ 2 ప్రభాతవార్త : ప్రపంచశ్రేణి మౌళిక సదుపాయాలతో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ప్రముఖ పారిశ్రామికవాడ సత్యవేడు శ్రీసిటీ సెజ్ గ్రామీణ ప్రాంతాల రోడ్లు దుస్థితికి చేరుకున్నాయి. మండలంలోని పరిసర గ్రామాల నుంచేకాక, తమిళనాడు ప్రాంతాల నుంచి కూడా కార్మికులు శ్రీసిటీ పరిశ్రమలకు ద్విచక్రవాహనాలు, బస్సులలో ప్రయాణం చేస్తుంటారు. ఇక్కడ గ్రామీణ ప్రాంతాల రోడ్లు అధ్వానంగా మారిన క్రమంలో కార్మికులు ద్విచక్రవాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురౌతున్న ఘటనలు లేకపోలేదు. ప్రధానంగా శ్రీసిటీ సెజ్ పరిశ్రమలకు వెళ్ళే సత్యవేడు వయా పాలగుంటరోడ్డు, చెరివి సబ్‌స్టేషన్‌రోడ్డు, అరూరు రోడ్డు గుంతలమయంగా మారాయి. ఇటువైపుగా ప్రయాణించాలంటే పరిశ్రమల కార్మికులు, స్థానిక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్న పరిస్థితి ఉంది. ఇకనైనా శ్రీసిటీ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు సంయుక్తంగా సెజ్ గ్రామాల్లో అధ్వానంగా మారిన ప్రధానరోడ్లుకు మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఆడుదాం ఆంధ్రాకు శ్రీకారం

తిరుపతి క్రీడ, డిసెంబర్ 2 ప్రభాతవార్త : దేశంలోనే అతిపెద్ద క్రీడా సంబరానికి సిఎం జగన్ మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఆడుదాం ఆంధ్ర పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా 51 రోజుల పాటు నిర్వహించే ఈ మెగా టోర్నీకి ఊరూవాడా ముస్తాబవుతున్నాయి. రాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా సిఎం జగన్ మోహన్ రెడ్డి ప్రారంభిస్తున్నార. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో తొలిసారి జగనన్న ప్రభుత్వం నిర్వహించబోతున్న ఈ క్రీడా సంబరాలు డిసెంబర్ 15వ తేది నుండి ఫిబ్రవరి 3వ తేదీ వరకు కొనసాగుతున్నాయి.ఆసక్తి ఉన్న 15 ఏళ్లకు పైబడిన క్రీడాకారులంతా డిసెంబర్ 10 లోపు మీ సమీపంలోని గ్రామ లేదా వార్డు సచివాలయంలో, వాలంటీర్ల ద్వారా కానీ వెబ్‌సైట్ ద్వారా, లేదా 1902కి ఫోన్ చేసి వివరాలు నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆడుదాం ఆంధ్ర పోస్టర్ను డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డి, ముద్రగడ, డిఎస్‌డిఓ సయ్యద్ సాహెబ్, శాప్ కోచ్‌లు, స్కేటింగ్ కోచ్, ప్రేమ్ నాథ్, స్విమ్మింగ్ కోచ్, ఆది, రెజ్లింగ్ కోచ్, హిందూజా, వాలీబాల్ కోచ్, యహాజాజ్ ఓపెన్ చేసారు.

## శ్రీకాళహస్తిలో భారీ వర్షం...
## మండలాల్లో వర్షంలోను వరినాట్లు




జలమయం అయిన నగరివీధి దృశ్యం

శ్రీకాళహస్తి, డిసెంబర్ 2 ప్రభాతవార్త : గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షానికి తొట్టంబేడు మండలంలోని వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల్లో సహా పలుదళిత, గిరిజనవాడలు నీటితో నిండిపోయాయి. ఎక్కడ చూసినా రోడ్లపై నీటిప్రవాహం కనపడుతూ పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. నవంబర్ నెల సాధారణ వర్షపాతం తొట్టంబేడు మండలంలో 330.4 ఉండగా శ్రీకాళహస్తి మండలంలో సాధారణ వర్షపాతం 330.3మి.మీ ఉండగా వర్షపాతం నమోదు కాలేదు. అయితే శనివారం సాయంత్రం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలో భారీ వర్షం కురవడంతో శ్రీకాళహస్తి పట్టణంలో గురువారం ఉదయం నుంచి సాయంత్రం 6గంటల వరకు 39.2 మి.మీ, తొట్టంబేడు మండలంలో 42.0మి.మీ వర్షపాతం నమోదైంది. రెండు రోజుల పాటు కురిసిన వర్షాలకు గ్రామాల్లో ప్రజల జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఓవైపు స్వర్ణమ్మకు నీరు నెమ్మదిగా చేరుతోంది. మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో అందరు అప్రమత్తం అవుతున్నారు. వర్షాలు ఎక్కువైతే ఓవైపు లోతట్టు ప్రాంతాల్లో ఇండ్లు నీటిలో మునిగిపోవడంతో పాటు తొట్టంబేడు మండలంలోని చిట్టత్తూరు పంచాయతీ కొత్తకండ్రిగ గ్రామంలో రోడ్డుపైనే నీటిప్రవాహం రావడంతో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇండ్లలోకి నీరు చేరడంతో వారు బిక్కుబిక్కుమంటూ ఉన్నారు. ఇక బోనుపల్లికి వెళ్లే మార్గంలో ఉన్న ఏరు పొంగి ప్రవహించడంతో బోనుపల్లి, కంచనపల్లి, అంజూరు, శ్రీకృష్ణాపురం గ్రామాలకు రాకపోకలు స్తంభిస్తాయి. ఇక అన్నదాతల వేసిన వరినాట్లు, మరోవైపు వరినార్లు నీట మునిగిపోయాయి. ఇప్పటికే అన్నదాతలు వేసిన వరినాట్లకు తెల్లతెగుళ్ళు సోకడంతో తీవ్రంగా నష్టపోయారు. ఇక పలు గ్రామాల్లో అన్నదాతలు వేసిన వరినార్లు, పైర్లు నీటితో నిండిపోయాయి. ఇక దళితవాడల్లో రోడ్లు బురదమయంగా మారడంతో గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు.

## చాలారోజుల తర్వాత నెర్రి కాలువకు జలకళ



తడ, డిసెంబర్ 2 ప్రభాతవార్త : గత ఐదురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నెర్రి కాలువకు జలకళ వచ్చింది. సుమారు 20 వేల ఎకరాల ఆయకట్టు కలిగిన నెర్రికాలువగా ప్రచారంలో ఉన్న పంట కాలువ నీటి ప్రవాహంతో కనిపిస్తోంది. ఇప్పటిదాకా ఈ కాలువలో చుక్కనీరు లేక ఎండిన చెరువులు మళ్లీ ఒక్కొక్కటిగా నీటితో నిండుతున్నాయి. దొరవారి సత్రం మండలం తనయాలి నుంచి మొదలవుతున్న కాలువ అనంతరం సూళ్లూరుపేట మండలం, పట్టణం నుంచి తడ మండలానికి చేరుకుంటుంది. ఇక్కడ వాటంబేడు, కారిజాత వంటి పెద్ద చెరువులకు ఈ నెర్రి కాలువ నీరే ఆధారం. ఆయకట్టుదారులు ఈ కాలువ నీటి కోసం ప్రతి ఏడాది ఎదురుచూస్తుంటారు. ఈ ఏడాది మొదట్లో వర్షాలు లేకపోవడం, తెలుగుగంగ నీటిని కాళంగి నదికి వదలకపోవడం వంటి కారణాలతో నెర్రి కాలువలో నీళ్లు లేకుండాపోయాయి. ఇప్పుడు ఈ కాలువలో ఉధృతంగా నీరు పారడం వల్ల తడ మండలానికి కూడా ఎంతో మేలవుతోంది. చెరువులు నిండి వ్యవసాయానికి చివరిరోజుల్లో కూడా ఉపయోగపడతాయని రైతులు భావిస్తున్నారు.

## వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు చోరీ



పుత్తూరు, డిసెంబరు 2 ప్రభాతవార్త : రూరల్ మండలం పరమేశ్వరమంగళం గ్రామంలో పట్టపగలు ఒక వృద్ధురాలి మెడలో బంగారు గొలుసును అపహరించిన సంఘటన శనివారం జరిగింది. బాధితులు తెలిపిన మేరకు... గ్రామంలో మునిరత్నం నాయుడు (82), ఆయన భార్య దాసరి నాగరత్నమ్మ (70) నివశిస్తున్నారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఇంటికి కొంత దూరంలో మునిరత్నం నాయుడు పొరుగువారితో మాట్లాడుతుండగా ఇద్దరు గుర్తు తెలియని యువకులు ద్విచక్ర వాహనంపై వచ్చి నేరుగా ఇంట్లోకి చొరబడ్డారు. వంట పనిలో వున్న నాగరత్నమ్మపై వెనుక నుంచి దాడి చేసి ఆమె మెడలో వున్న సుమారు 5 సవర్ల బంగారు గొలుసును బలవంతంగా గుంజారు. అడ్డుకోవడానికి ప్రయత్నించగా ఆమె ముఖంపై పిడిగుద్దులు కొట్టడంతో స్పృహ తప్పి పడిపోయింది. దాంతో పక్కనే వున్న కుర్చీకి ఆమెను కట్టేసి పారిపోయారు. కొంత సేపు తర్వాత ఇంట్లోకి వచ్చిన మునిరత్నంనాయుడు స్పృహ తప్పి వున్న భార్యను గమనించి గట్టిగా కేకలు వేయడంతో ఇరుగుపొరుగు వచ్చి తొలుత పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రి తర్వాత మెరుగైన చికిత్స కోసం ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు బాధితులు తెలిపారు.

## కార్తీక దీప దర్శనం సర్వపాపహరణం



శ్రీకాళహస్తి, డిసెంబర్ 2 ప్రభాతవార్త : కార్తీమాసం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర్వామి ఆలయంలోని ఊంజల్‌సేవ మండపం ఎదురుగా ఆకాశదీపాన్ని శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, కార్యనిర్వహణాధికారి కెయస్. రామారావులు విచ్చేసి ఆకాశదీపాన్ని వెలిగించారు. బియ్యపు శ్రీవాణి మాట్లాడుతూ కార్తీకమాసం శివకేశవులకు ఎంతో ప్రీతిపాత్రమైందని తెలిపారు. కార్తీకదీపాన్ని దర్శించుకోవడానికి ప్రతిరోజు స్థానికులే కాకుండా వివిధ ప్రాంతాలనుంచి వచ్చే భక్తులు దర్శించునే విధంగా ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఆలయన ఎసి మల్లికార్జున ప్రసాద్, దేవస్థాన పాలక మండలి సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ, ప్రత్యేక ఆహ్వానసభ్యులు శ్రీదేవి, ఆలయ అధికారులు టెంపుల్ ఇన్‌స్పెక్టర్ హరియాదవ్, వేదపండితులు మరియు అర్చకులు మరియు దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## భక్తులకు నాణ్యమైన భోజనం అందించాలి : ఆలయ ఛైర్మన్



శ్రీకాళహస్తి, డిసెంబర్ 2 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వ రాలయం లోని నిత్యాన్న దానంలో ప్రతిరోజు వేలాది మంది భక్తులు విచ్చేసి అన్నదాన ప్రసా దాన్ని స్వీకరిస్తారు. ఈనేపథ్యంలో శనివారం ఆలయ ధర్మ కర్తల మండలి ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలిం చారు. నిత్యాన్నదాన మండ పానికి వెళ్ళి అన్న ప్రసాదాలను తనిఖీచేశారు. భక్తులను నాణ్యత ప్రమాణాలపై అడిగి తెలుసుకున్నారు. నిత్యాన్నదానంలో వినియోగిస్తున్న సరుకులు, కూరగాయాలను పరిశీలించి పరిశుభ్రత ముఖ్యమని ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందికి సూచించారు. ప్రసాదాల్లో నాణ్యత ప్రమాణాలు ఏమాత్రం తగ్గరాదని, రుచికరమైన అన్న ప్రసాదాన్ని భక్తులకు అందించాలని తెలిపారు. ప్రతి భక్తుడు తృప్తికరంగా భోజనం చేసే విధంగా మర్యాదగా భక్తులతో వ్యవహరించాలన్నారు. నిత్యాన్నదాన పథకానికి భక్తులు విరివిగా విరాళాలు అందించాలని తమ జన్మదినాలు ఇతర తమ కుటుంబాల్లో జరిగే సంతోషకరమైన రోజుల్లో నిత్యాన్న దానంకు విరాళంగా ఇచ్చి భగవంతుని సేవలో అన్నదానంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రోజు 5వేల నుంచి 7వేల వరకు భోజనం, రాత్రివేళ 2500మందికి అన్న ప్రసాదాలు వితరణ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో దేవస్థానం అన్నదానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సన్నిధిలో రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి



శ్రీకాళహస్తి, డిసెంబర్ 2 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయానికి రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ కుటుంబసమేతంగా శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి విచ్చేశారు. ఆయనకు దక్షిణగోపురం వద్ద ఆలయ కార్యనిర్వహణాధికారి కెయస్. రామారావు, ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి, డిఈవో డాక్టర్ వి.శేఖర్, ఎంఈవోలు భువనేశ్వరి, బాలయ్యలు స్వాగతం పలికారు. ఆలయంలో వెలసిన స్వామి అమ్మ వార్లను ప్రత్యేకదర్శనం చేసుకోవ డంతో పాటు పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వీరికి దక్షిణామూర్తి సన్నిధి వద్ద స్వామివారి శేషవస్త్రాలను తీర ప్రసాదాలతో పాటు వేదపండితుల ఆశీర్వచనాలను అందించారు. దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించిన వారిలో ఆలయ అధికారులు, ఎంఈవో కార్యాలయ సిబ్బంది ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వార్త
ప్రభాతవార్తకు విలేకరులు కావలెను
తెలుగు దిన పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
తిరుపతి ప్రెస్‌క్లబ్, తిరుపతి ఎడ్యుకేషన్, తిరుపతి జిల్లా కలెక్టరెట్, తిరుచానూరు, చిత్తూరు టౌన్, చిత్తూరు జిల్లా కలెక్టరేట్, పలమనేరు, పుంగనూరు, పాలసముద్రం, నాయుడుపేట, ఓజిలి కేంద్రాల్లో పనిచేయుటకు.
మీ పూర్తి బయోడేటాతో...
వారం రోజుల లోపు ఈ క్రింది అడ్రస్సును సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, మూడవ మైలురాయి, రేణిగుంటరోడ్డు, తిరుపతి. సెల్: 9848131880